# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 245 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 11 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


# మరోసారి హస్తినకు సీఎం రేవంత్

**పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం**

**రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి చర్చించే అవకాశం**

**గ్రాంట్ల విడుదల చేయాలనీ కేంద్ర మంత్రులను కోరే అవకాశం**



**హైదరాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత ఉదయం):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. ఈసారి ఒంటరిగా కాకుండా.. కుటుంబ సమేతంగా హస్తినకు వెళ్తున్నారు రేవంత్ రెడ్డి. మొదట ఢిల్లీకి వెళ్లి.. అటు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడే ఉండనున్నట్టు అధికారిక వర్గాలు తెలిపారు. కాగా.. మంగళవారం సాయంత్రమే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి పయనం కానున్నారు. అక్కడి నుంచి జైపూర్‌కు వెళ్లనున్నారు. జైపూర్‌లో తమ బంధువుల వివాహ వేడుక ఉండగా.. దానికి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరుకానున్నారు. జైపూర్‌లో వివాహ కార్యక్రమానంతరం.. రేవంత్ రెడ్డి మళ్లీ ఢిల్లీకి చేరుకోనున్నట్టు తెలుస్తోంది. ఓవైపు.. బంధువుల పెళ్లికి హాజరవటమే కాకుండా.. మరోవైపు రాజకీయ వ్యవహారాల్లో కూడా రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్టు ..మిగతా 2లో

### ఎన్ని ఇబ్బందులొచ్చినా

# ప్రజావాణి కొనసాగిస్తాం

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం




**కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత ఉదయం):** ప్రజావాణి కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత మెరుగుపరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిన ఏడాది పూర్తయిన సందర్భంగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. వారి నుంచి పలు సూచనలు స్వీకరించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి పోయిందని.. భట్టి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని భట్టి వివరించారు. అధికారంలో వచ్చిన వెంటనే ప్రజావాణి ఏర్పాటు చేశామని.. నిరంతర పర్యవేక్షణతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతుందని భట్టి అన్నారు. అదిలాబాద్‌లో పోడు భూముల పట్టాలకు పరిష్కారం తమ ప్రభుత్వం చూపిందన్నారు. అటవీ ప్రాంతాల్లో నివసించే వారికి సోలార్ పవర్ ఇస్తాం అని భట్టి పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం తమ ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజా వాణి మొదలై నేటికీ ఏడాది పూర్తయింది. ఏడాది కాలంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపిన ప్రజావాణి.. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో సమస్యలకు పరిష్కారం చూపింది. ఏ శాఖలో సమస్య ఉన్న ప్రజావాణి పరిష్కారం చూపుతుందన్నారు. ఆరోగ్య సమస్యలకు కూడా ప్రజావాణి ద్వారా సంబధిత హాస్పటల్‌కి పంపి చికిత్స చేసుకోవచ్చన్నారు. స్కాలర్షిప్ సమస్యలను ప్రజావాణి తీర్చిందని భట్టి తెలిపారు. గల్ఫ్ కార్మిక బాధితులకు ప్రజావాణి ద్వారా సహాయం అందిందన్నారు. ..మిగతా 2లో



### 17న రాష్ట్రపతి

# తెలంగాణ పర్యటన

**హైదరాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత ఉదయం):** ఈ నెల 17 నుంచి తెలంగాణలో రాష్ట్రపతి పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికా రులతో సమావేశమయ్యారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరా బాద్‌లో ఉంటారని సీఎస్ తెలిపారు. రాష్ట్రపతి పర్యటనను సంతృప్తికరంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయం తో పని చేయాలని సూచించారు. తగిన రీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను శాంతికుమారి ఆదేశిం చారు. పాములు పట్టేవారిని నియమించి పాము పట్టే పనిని ముందుగానే పూర్తి చేయాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలూ పాములు పట్టే బృందాన్ని ఏర్పాటు చేయాలని సీఎస్ ఆదేశించారు. అలాగే, GHMC సమన్వయంతో ..మిగతా 2లో

# రాంగోపాల్‌వర్మకు హైకోర్టులో ఊరట

**శరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు**

**దర్యాప్తుకు సహకరించాలని ఆదేశం**

**హైదరాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత ఉదయం):** రాంగోపాల్‌వర్మకు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కాగా దర్యాప్తునకు సహకరించాలని, పోలీసులు కోరినప్పుడు విచారణకు హాజరుకావాలని రాంగోపాల్‌వర్మను ఆదేశించింది. సోషల్ మీడియాలో చంద్రబాబు, పవన్, లోకేశ్‌పై అసభ్యకర పోస్టులపై కేసుకు సంబంధించిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ మేరకు వర్మకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.



### కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి

# ఎస్‌ఎం కృష్ణ కన్నుమూత

## సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, ప్రముఖులు



బెంగళూరు, డిసెంబర్ 10 (ప్రభాత ఉదయం): కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్‌ఎం కృష్ణ (92) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తెల్లవారు జామున బెంగళూరులోని సదాశివనగర్‌లో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన స్వగ్రామం మద్దూరులోని సోమనహళ్లిలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఎస్‌ఎం కృష్ణ మృతి నేపథ్యంలో ..మిగతా 2లో

### మోహన్‌బాబు నివాసంలో

# మంచు మనోజ్‌పై దాడి



**జల్‌పల్లిలో మరోసారి ఉద్రిక్తత**

**మనోజ్‌ను అడ్డుకున్న భద్రతాసిబ్బంది**

**గేట్లు తీయకపోవడంతో నెట్టుకొని లోపలికి వెళ్లిన మనోజ్**

**మంచు ఫ్యామిలీలో తారాస్థాయికి చేరిన వివాదాలు**

**ప్రాణహాని ఉందని అదనపు డీజీపీకి మనోజ్ దంపతుల ఫిర్యాదు**



2

# గ్రూప్ 2 పరీక్షలు యధాతధం

## వాయిదాకు హైకోర్టు నిరాకరణ



హైదరాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత ఉదయం): తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలు మరో నాలుగు రోజుల్లో జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే హాల్ టికెట్లు కూడా టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిని సోమవారం విచారించిన హైకోర్టు వాయిదాను తిరస్కరించింది. డిసెంబరు 15, 16 తేదీల్లో జరగనున్న పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, ఈ పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. కాగా డిసెంబరు 16న రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పరీక్షలున్నందున గ్రూప్ 2ను వాయిదా వేయాలని కోరుతూ టీజీపీఎస్సీకి ఇచ్చిన వినతిపత్రంపై స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ ఆర్.జ్యోతి అనే అభ్యర్థితోపాటు వివిధ జిల్లాలకు చెందిన సుమారు 22 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పుల్లా కార్తీక్ ఇరు పక్షాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ డిసెంబర్ 16న గ్రూప్ 2 కి సంబంధించి పేపర్ 3, 4 పరీక్షలు ఉన్నాయని, అదేరోజు ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా ఉందని అన్నారు. రెండింటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒక పరీక్ష రాస్తే మరో పరీక్షను కోల్పోవల్సి వస్తుందని, అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను రీషెడ్యూల్ చేయమని కోరుతూ టీజీపీఎస్సీకి నవంబరు 25న వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు.ఇక మరోవైపు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ.. 783 పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని, ఇప్పటికే హాల్‌టికెట్లు కూడా డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయన్నారు. కేవలం 22 మంది కోసం పరీక్ష వాయిదా వేస్తే కొందరికే ప్రయోజనం ఉంటుందని, మిగతా లక్షల మంది అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పరీక్ష ఏర్పాట్లన్నీ పూర్తయినందున.. ఈ స్థాయిలో పరీక్షలు వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.కాగా తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షల హాల్ టికెట్లు తాజాగా విడుదలయ్యాయి. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు అందుబాటులోకి లింక్ తీసుకు వచ్చింది. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు ఉంటాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ పోస్టుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా పరీక్షకు హాజరుకానున్నారు. ఇతర సమాచారం కోసం టీజీపీఎస్సీ హెల్ప్‌లైన్ నంబర్లు 040-22445566/ 23542185/23542187ను సంప్రదించవచ్చు.

# మోహన్‌బాబు నివాసంలో మంచు మనోజ్‌పై దాడి



హైదరాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత ఉదయం): మంచు ఫ్యామిలీలో ఉద్రిక్తతలు మరింత వేడెక్కాయి. ఉదయం నుంచి మంచు మోహన్ బాబు, ఆయన చిన్న కుమారుడు మంచు మనోజ్ మధ్య జరిగిన చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదు. దీంతో సాయంత్రం భార్యతో కలిసి అడిషనల్ డీజీపీని కలిసిన మనోజ్ కాసేపటి క్రితం తిరిగి జల్‌పల్లి చేరుకున్నాడు. లోనికి వెళ్లిన మంచు మనోజ్‌పై దాడి జరిగినట్లు తెలుస్తోంది. చిరిగిన చొక్కాతో మంచు మనోజ్ బయటకు రావడం కనిపించింది. ముందుగా మనోజ్ దంపతులను అక్కడున్న భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. గేట్లు తీయాలంటూ సెక్యూరిటీ సిబ్బందిపై మనోజ్ మండిపడ్డారు. తమ కుమార్తె లోపల ఉందని లోనికి వెళ్లాలని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎంత సేపటికి గేట్లు తీయకపోవడంతో నెట్టుకొని లోపలికి వెళ్లాడు. కాసేపటి తరువాత మంచు మనోజ్ చిరిగిన చొక్కాతో బయటకు రావడం కనిపించింది. ఈ సమయంలో లోనికి వచ్చిన మీడియా ప్రతినిధులపై మోహన్‌బాబు ఆగ్రహంతో ఊగిపోయారు. వారిపై చేయిచేసుకున్నారు. బౌన్సర్ల దాడిలో ఓ కెమెరామెన్ కిందపడిపోయారు. మీడియా ప్రతినిధులను బయటకు నెట్టి బౌన్సర్లు గేటుకు తాళం వేశారు. మరోవైపు మంచు కుటుంబంలోని వివాదాలు పరస్పర ఫిర్యాదులతో రచ్చకెక్కాయి. మోహన్‌బాబు ఫిర్యాదు మేరకు హైదరాబాద్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో మనోజ్‌పై కేసు నమోదైంది. ఇవాళ పెద్దమనుషుల సమక్షంలో జరిగిన మోహన్‌బాబు, విష్ణు, మనోజ్ మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఇది ఆస్తికోసం కాకుండా ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటమని మనోజ్ తెలిపారు. తన భార్య మౌనికతో కలిసి అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ని కలిశారు. న్యాయం కోసం స్టేషన్లో ఫిర్యాదు చేస్తే పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రాణహాని ఉందని, భద్రత కల్పించాలని వారు అదనపు డీజీపీకి విజ్ఞప్తి చేశారు.రంగారెడ్డి జిల్లా జల్‌పల్లిలోని మంచు మోహన్ బాబు ఇంటి వద్ద ఉదయం నుంచి హైడ్రామా నెలకొంది. న్యాయం చేయాలంటూ మనోజ్ అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ని కలిసే వరకు పరిస్థితులు దారితీశాయి. ఇంట్లో ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు తనపై దాడికి యత్నించారని మనోజ్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుమారుడు మనోజ్‌తో పాటు ఆయన భార్య మౌనికతో తనకు హాని ఉందని రాచకొండ కమిషనర్‌తో పాటు పహాడీషరీఫ్ పీఎస్‌లో మోహన్ బాబు సైతం ఫిర్యాదు చేశారు. ఇరువురి ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు కేసులు నమోదు చేశారు. అయితే నిన్న పెద్ద మనుషుల సమక్షంలో మోహన్ బాబుకు, మనోజ్‌కు మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరువురు స్టేషన్లో పరస్పరం ఫిర్యాదులు చేశారు. తాజాగా ఇవాళ విదేశాల నుంచి తిరిగి వచ్చిన పెద్ద కుమారుడు విష్ణుకు మోహన్ బాబు ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతం పలికి ఇంటికి తీసుకొచ్చారు. అనంతరం సన్నిహితుల సమక్షంలో మోహన్ బాబు, విష్ణు, మనోజ్ సమస్య పరిష్కారానికి చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే కాసేపటికి ఉన్నపళంగా చర్చల మధ్యలోంచే భార్య మౌనికతో పాటు బౌన్సర్లను తీసుకొని మనోజ్ బయటకు వచ్చారు. చర్చల సమయంలో తన భార్యతో పాటు తన బౌన్సర్లను బయటకు పంపే ప్రయత్నం చేశారని మనోజ్ మీడియాకు తెలిపారు. పోలీసులు సైతం తనకు రక్షణ కల్పిస్తామని నమ్మబలికి తన బౌన్సర్లనే బెదిరించారని మనోజ్ వివరించారు. పోలీసుల ఏకపక్ష ధోరణిని ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ వివాదంలో తన భార్యతో పాటు 7 నెలల కుమార్తెను లాగడం అమానుషం అంటూ మనోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మోహన్ బాబు నివాసం వద్ద నుంచి మనోజ్ వెళ్లిపోయిన తర్వాత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మనోజ్ బౌన్సర్లకు, విష్ణు బౌన్సర్లకు మధ్య వివాదం తలెత్తి ఘర్షణకు దారితీసింది. జోక్యం చేసుకున్న విష్ణు ఇరువర్గాల బౌన్సర్లకు సర్దిచెప్పి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. మనోజ్ తరఫు బౌన్సర్లను విష్ణు గేటు బయటకు పంపించారు. అనంతరం ఆయన తరఫు బౌన్సర్లను మందలించారు. ఈ క్రమంలో మనోజ్ తరఫు బౌన్సర్లను కూడా భూమా మౌనిక మందలిం చారు. ఘర్షణ వాతావరణం తలెత్తేలా ప్రవర్తించొద్దని సూచించారు. అనంతరం బౌన్సర్లంతా గేటులోపలికి వెళ్లారు. ఇదిలా ఉండగా మోహన్‌బాబు నివాసానికి ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి, సీఐ గురువారెడ్డి చేరుకున్నారు. మోహన్ బాబు వాంగ్మూ లం నమోదు చేసుకుని వెళ్లిపోయారు. అనంతర ఓ న్యాయ వాది మోహన్‌బాబు ఇంట్లోకి వెళ్లారు. తదుపరి తీసుకోవా ల్సిన చర్యల గురించి, చట్టప్రకారం ముందుకెళ్లాల్సిన తీరు గురించి మోహన్‌బాబు న్యాయవాదితో చర్చించినట్లు సమాచారం. మరోవైపు ఏ కుటుంబంలోనైన గొడవలు సర్వసాధారణమని ఎంతో మంది కుటుంబాల్లో వివాదాలను పరిష్కరించి కలిపానని మోహన్ బాబు తెలిపారు. తమ కుటుంబంలో తలెత్తిన వివాదాన్ని కూడా సామరస్యంగా పరిష్కరించుకుంటా మని వెల్లడించారు. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగా వున్నాయి. ఆత్మ గౌరవం కోసం చేస్తున్న పోరాటంలో తనకు న్యాయం జరిగే వరకూ ఎక్కడివరకైనా వెళ్తానని మనోజ్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే భార్య మౌనికతో వెళ్లి డీజీపీ జితేందర్‌ను కలిశారు. పోలీసుల తీరుతో పాటు తనకు జరుగుతున్న అన్యాయం గురించి వివరించారు. ఇక ఈ ఘటనలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.



మార్కెట్ యార్డ్ స్థలం కబ్జా అవుతుందని సెక్రటరీకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

# వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 10(ప్రభాత ఉదయం)జిల్లా కేంద్రంలో గల గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, మార్కెట్ యార్డు స్థలాన్ని కాపాడే బాధ్యత అధికారులపై ఉందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం మార్కెట్ యార్డు స్థలాన్ని కాపాడాలంటూ మార్కెట్ యార్డు కార్యదర్శి నర్సింహ్మకు వారు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గద్వాల మార్కెట్ యార్డు స్థలాన్ని కబ్జా చేస్తున్నట్లు పలు దిన పత్రికలలో కథనాలు వెలువడాయన్నారు. కబ్జాదారుల నుంచి కాపాడకపోతే రైతల పక్షాణ కబ్జాదారుల మీద ఎంతటి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు హెచ్చరించారు. గద్వాల వ్యవసాయ మార్కెట్ రైతులకు గుండెకాయ లాంటిది అలాంటిది మార్కట్ యార్డు స్థలాన్ని ఆక్రమిస్తే సహించేది లేదన్నారు. దొంగలు దొంగలు కలిసి గట్లు పంచుకున్నట్టు గత పది సంవత్సరాల నుండి ఈ తతంగం నడుస్తూనే ఉన్నదన్నారు. జిల్లా నడిబొడ్డున ఇంత తతంగం నడుస్తున్న సంబంధిత అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్ని మండిపడ్డారు. ఈ ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్నది ఎవరు..? వారికి ముట్టిన వాటా ఎంత ఇవన్నీ గద్వాల రైతులకు తెలియాలన్నీ, వ్యవసాయ మార్కెట్ కాంపౌండ్ కూలగొట్టిన ఇంతవరకు చర్యలు లేవంటే సంబంధిత అధికారులకు వాటా ముట్టిందేమోననిపిస్తుంది, మార్కెట్ అధికారులు స్పందించకపోతే రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత నాయకత్వంలో పెద్ద ఎత్తున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి,భాస్కర్ యాదవ్, డి.ఆర్.శ్రీధర్, ఖలీం, కృష్ణమూర్తి, కపట్రాల వెంకట్రాములు,నందిన్నె రాజశేఖర్,నారాయణ, వడ్డే కృష్ణ తదితరులు ఉన్నారు.



# సిద్దిపేటలో తిరుమల శ్రీవారి ఆలయం నిర్మించండి

## టీటీడీ ఛైర్మన్‌కు హరీష్‌రావు వినతి

హైదరాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత ఉదయం): తెలుగు ప్రజలంతా కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం.. త్వరలోనే సిద్దిపేట లో కొలువు దీరనుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. మంగళవారం (డిసెంబర్ 09న) తిరుపతి వెళ్లిన హరీశ్ రావు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిని కలిశారు. సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు ప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయ నిర్మాణం చేపట్టాలని కోరారు. వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం కోమటి చెరువు ప్రాంతంలో ఇప్పటికే.. 5 ఎకరాల 10 గుంటల స్థలాన్ని మంజూరు చేశామని టీటీడీ ఛైర్మన్‌తో హరీశ్‌రావు తెలిపారు. గతంలోనే టీటీడీకి చెందిన ఇంజనీరింగ్ అధికారులు కోమటి చెరువు ప్రాంతంలో పర్యటించి ఆలయ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారని బీఆర్ నాయుడికి తెలిపారు. అందులు అనుగుణంగానే ఆలయ నిర్మాణ నమునా, డిజైన్లను కూడా రూపొందించారని వివరించారు. తిరుపతి వెంకటేశ్వర స్వామిని తెలుగు ప్రజలంతా ఎంతో ఇష్టంగా కొలుస్తారని.. ఇలవేల్పుగా భావిస్తారని తెలిపారు. అలాంటి శ్రీవారి ఆలయం సిద్దిపేటలో నిర్మించడం గొప్ప అదృష్టమని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు.వచ్చే టీటీడీ బోర్డు మీటింగ్‌లో సిద్దిపేటలో వెంకటేశ్వర దేవాలయ నిర్మాణానికి ఆమోదం తెలిపేలా చొరవ తీసుకోవాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. కాగా.. ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా బీఆర్ నాయుడినే రావాల్సిందిగా హరీష్ రావు కోరారు. అందుకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. వెంటనే చీఫ్ ఇంజనీర్ అధికారి, సంబంధిత అధికారులను పిలిచి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. దీంతో.. సిద్దిపేటలో త్వరలోనే.. తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడు కొలువుదీరనున్నాడన్న మాట.కాగా.. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో.. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో తిరుమలేశుని దేవాలయాలు నిర్మించటమే కాకుండా పాడుబడిపోతున్న ప్రముఖ పుణ్యక్షేత్రాలను పునరుద్ధరించే బృహత్కార్యాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే.. సిద్దిపేటలో కూడా టీటీడీ ఆలయాన్ని నిర్మించేందుకు గతంలోనే ప్రతిపాదన చేశారు. అందుకు కావాల్సిన స్థలాన్ని కూడా కేటాయించటం.. దాన్ని టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించటం, డిజైన్లు కూడా ఫైనల్ చేయటం జరిగిపోయాయి. అయితే.. తెలంగాణ, ఏపీల్లో ప్రభుత్వాలు మారటం, టీటీడీ బోర్డు కూడా మారిపోవటంతో.. ఈ నిర్మాణ పనులు పట్టాలెక్కలేదు. దీంతో.. హరీష్ రావే మరోసారి టీటీడీ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లటం గమనార్హం.

# యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూకి 90 మందికిపైగా అర్హత!

న్యూఢిల్లీ డిసెంబర్ 10 (ప్రభాత ఉదయం): యూపీఎస్సీ నిర్వహించిన సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్షల ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20, 21, 22, 28, 29 తేదీల్లో మెయిన్ పరీక్షలు జరిగాయి. ఈ ఫలితాలను డిసెంబర్ 9న సాయంత్రం యూపీఎస్సీ విడుదల చేసింది. పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ)కు అర్హత సాధించిన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో కూడిన జాబితాను విడుదల చేసింది. ఈ ఏడాదికి మొత్తం 1056 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు యూపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించి జులై 1న ఫలితాలు వెల్లడించారు. ఆ తర్వాత సెప్టెంబర్‌లో మెయిన్స్ నిర్వహించగా తాజాగా ఫలితాలు వెల్లడించారు. యూపీఎస్సీ పరీక్షలు మొత్తం మూడు దశల్లో జరుగుతాయి. ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు పూర్తవగా త్వరలోనే ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు. ఇంటర్వ్యూలో సత్తా చాటిన అభ్యర్థులను ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్, ఇతర కేంద్ర (గ్రూప్ ఏ, గ్రూప్ బి) సర్వీసులకు ఎంపిక చేస్తారు. అయితే మెయిన్స్‌లో క్వాలిఫై అయిన వారిని మాత్రమే ఇంటర్వ్యూకి అనుమతిస్తారు.

# కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ కన్నుమూత

మొదటి పేజీ తరువాయి...

కర్ణాటక ప్రభుత్వం 3 రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. పూర్తి అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఎస్ఎం కృష్ణ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. 'కృష్ణ ఒక అద్భుమైన నేత. అన్ని వర్గాల ప్రజల నుంచి అభిమానాన్ని అందుకున్నారు. తన జీవితాంతం ఇతరుల కోసం పాటు పడ్డారు. కర్ణాటక సీఎంగా అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి. ప్రత్యేకంగా మౌలిక సదుపాయల కల్పనపై ఆయన ఎక్కువ దృష్టి సారించారు. ఎస్ఎం కృష్ణలో గొప్ప పాఠకుడు, ఆలోచనాపరుడు ఉన్నారు' అని ఎక్స్ వేదికగా తెలిపారు.

# 46 జీవోపై ప్రభుత్వ వైఖరి ఏంటి

## పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానం ఏమిటి

## సరైన కౌంటర్ దాఖలు చేయండి

## తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశం

హైదరాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత ఉదయం): రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో 5010 పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 46ను సవాలు చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు కాగా.. ప్రతివాది అయిన తెలంగాణ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన 46 జీవోను సవాలు చేస్తూ.. కొందరు అభ్యర్థులు మొదట హైకోర్టును ఆశ్రయించగా.. వారి వాదనలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు ఆగస్టు 28వ తేదీన ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. దీంతో.. హైకోర్టు తీర్పును సవాలు చేస్తున్న మాటూరి శ్రీకాంత్ సహా.. 74 మంది అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు.అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై.. జస్టిస్ అభయ్ ఎస్ ఓక, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే.. ప్రతివాదులైన తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 46 జీవోపై తమ వైఖరి, పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానంపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 27వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో.. బాధితుల తరఫు న్యాయవాది ఆధిత్య సోండీ.. కేసు పరిష్కారమయ్యే వరకు ఖాళీగా ఉన్న 900 పోస్టుల భర్తీని నిలిపేయాలని వాధించారు. స్పందించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణ వరకు వేచిచూడాలని స్పష్టం చేసింది. బాధితుల పక్షాన విచారణకు బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఏనుగుల రాకేష్ రెడ్డి కూడా హాజరయ్యారు. అయితే.. పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం జోవో నెంబర్ 46ను తెలంగాణ ప్రభుత్వం జారీ చేయగా.. దాన్ని డిమాండ్ చేస్తూ.. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జీవో నెంబర్ 46ను రద్దు చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నాలు నిర్వహించారు. కాగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి పరిస్థితులకు అనుగుణంగా జీవో 46 ను తీసుకొచ్చింది.

# బీజేపీ నాయకులు వై శ్రీధర్ జన్మదినం సందర్భంగా అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు







బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ జన్మదినం సందర్భంగా ఆయనను కలసి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, స్నేహితులు

బుద్వేల్, డిసెంబరు10(ప్రభాత ఉదయం): బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యతిపతి శ్రీధర్ జన్మదిన వేడుకలు మంగళవారం రాజేంద్రనగర్ లో ఘనంగా జరిగాయి. బీజేపీ నాయకులతోపాటు యోగా గురువులు, సహచరులు శ్రీధర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**స్వాములకు భిక్ష :**
మంగళవారం ఉదయం రాజేంద్రనగర్ హరి హర క్షేత్రం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణ లో అయ్యప్ప స్వాములకు శ్రీదర్ ఆద్వర్యంలో భిక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ జన్మ దిన సందర్భంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ అంజన్ కుమార్ గౌడ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎం కొమరయ్య, అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్, బొక్క బాల్ రెడ్డి, నగేష్, జగన్ , సులిగె వెంకటేష్ , డివిజన్ అధ్యక్షుడు జి బాబురావు, నల్లింగ్ రమేష్. జయనంద్ రెడ్డి. ఈ వేణుగోపాల్ తదితరులు పాల్గొనీ శుభాకాంక్షలు తెలిపారు

# కన్నుల పండువగా రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫ్యామిలీస క్రిస్మస వేడుకలు



బైబిల్ సందేశాలను అందజేస్తున్న మన్నా గ్రూప్ ఆఫ్ మినిస్ట్రీస్ కో ఫౌండర్ బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి



క్రైస్తవ సంఘ కాపరులనుద్దేశించి మాట్లాడుతున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి తోపాటు క్రైస్తవ సంఘాల పెద్దలు, నాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



క్రైస్తవ ఆధ్యాత్మిక గీతాలను ఆలపిస్తున్న పాస్టరమ్మల ఫెలోషిప్ ప్రతినిధులు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ పాస్టర్స్ ప్యామిలీస్ క్రిస్మస్ వేడుకలు మంగళవారం కిస్మత్ పూర్ లోని రాక్ చర్చ్ క్యాంపస్ లో గల మన్నా మిలేనియం వర్షిప్ సెంటర్ లో ఘనంగా జరిగాయి. పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె.సుందర్ పాల్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలలో మన్నా మినిస్ట్రీస్ కో ఫౌండర్ బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి బైబిల్ సందేశాలను అందజేశారు. దేవుని సేవకులైన వారు గొప్పవారని, వారు యోసయ్య మార్గంలో నడుచుకుంటు ఆయన మార్గాన్ని ప్రజలకు తెలియజేయడానికి పనిచేయాలన్నారు. విశ్వాసముతో ముందుకు సాగాలన్నారు. దేవుని ప్రార్థించినప్పుడు ఆయన సమస్తమును జరిగిస్తాడన్నారు. యేసయ్య మార్గాన్ని సరాళం చేయడానికి బాప్తిస్మమిచ్చు యోహాను ఈ లోకంలో జన్మించాడని గుర్తు చేశారు. అలాగే నేడు సేవకులు పనిచేయాలన్నారు. సేవకుల పిల్లలను దేవుని కోసం ప్రతిష్టించి ఆయన మార్గంలో నడుచుకునే విదంగా పెం చాలన్నారు.

**ఎమ్మెల్యే కాకముందు నుంచే.....**
క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ.ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, నేను ఎమ్మెల్యే కాకముందునుంచి చర్చీలకు వెళతానని, చర్చీలకు వెళ్లినప్పుడు మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. చర్చీలో ఉన్నంత సేపు మనస్సు ఉల్లాసంగా ఉంటుందన్నారు. క్రైస్తవ్యంలో చిన్నా పెద్ద అన్ని తేడా ఉండదని, నా దగ్గర కూడ అందరి కోసం పనిచేసే మనస్తత్వం ఉందన్నారు. సామాన్యమైన నేను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానంటే మీ అందరి ప్రార్థన, యేసయ్య దీవెనలతో నే అని నమ్ముతానన్నారు. మనం ఎంత ఎత్తుకు ఎదిగామని కాదని దాని నిలబెట్టుకోగలిగిన వారమై ఉండాలన్నారు. ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు తాను ప్రజల కోసమే పనిచేస్తున్నానని, మధ్యలో రెండు గంటల సమయం మాత్రమే విశ్రాంతి తీసుకుంటానన్నారు. నాకు చేతనైనంతవరకు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరికోసం సేవ చేస్తానన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉన్న పాస్టర్లందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. ప్రభుత్వం నుంచి క్రైస్తవలకు ఎలాంటి పథకాలు వచ్చిన వాటిని వారికి అందించడానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేషంత్ రెడ్డి కూడా చాలా బాగా పనిచేస్తున్నాతన్నారు. 11 నెలలో అనేక నూతన ఆలోచనలతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

**క్రిస్మస్ కానుకల పంపిణీ**
రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోఫిస్ ఆద్వర్యంలో జరిగిన పాస్టర్స్ ప్యామిలీస్ క్రిస్మస్ వేడుకల సందర్భంగా పాస్టర్ల కుటుంబాలకు క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. మన్నా మినిస్ట్రీస్ కో ఫౌండర్ బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి. క్రైస్తవ సంఘాల నాయకులు- బండ్లగూడ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్లతో కలసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వివిధ చర్చీలకు చెందిన యుపతీ యువకులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల పెద్దలు రెవరెండ్ డాక్టర్ జి.విజయభూషణం, రెవరెండ్ డాక్టర్ బీసీ పాల్, రెవరెండ్ పి.స్వర్తకుమార్, పాస్టర్స్ పెలోషిప్ ప్రధాన కార్యదర్శి రెవరెండ్ ఇ.మనోహరం, కోశాధికారి రెవరెండ్ జేపీ పాల్, ఉపాధ్యక్షుడు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, కార్యదర్శి రెవరెండ్ ఎన్.రవి కుమార్, కార్యవర్గ సభ్యులు రెవరెండ్, ఎన్ .రాజారాం. రెవరెండ్, సామ్యూల్ రాజ్, రెవరెండ్ డి.ఆనంద్ పాల్, రెవరెండ్ సురేశ్, పాస్టర్ పాల్ దేవరాజ్, బండగూడ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ బి.మహేందర్ గౌడ్, కార్పోరేటర్లు సురేశ్ గౌడ్ , సాగర్ గౌడ్, నాయకులు రగడంపల్లి శ్రావన్, మలాకి రత్నం, ప్రమీల, పాస్టరమ్మల ఫెలోషిప్ అధ్యక్షురాలు సిస్టర్ పి.అనురాధ. ప్రధాన కార్యదర్శి సిస్టర్ ఎన్.స్వర్ణ, కోశాధికారి నెస్టర్ పీబే, సిస్టర్ లీనా కుమారి, సిస్టర్ యేసుమణి, సిస్టర్ డాక్టర్ సుజాత, సిస్టర్ హెప్సిబా, సిస్టర్ పద్మ, సిస్టర్ ప్రసన్న, సిస్టర్ స్పందన, సిస్టర్ ప్రవీణా కుమారి, సిస్టర్ సునీత తదితరులు పాల్గొన్నారు.



వైబ్రెంట్ కమ్యూనిటీ చర్చ్ లో బైబిల్ సందేశాలను వివరిస్తున్న రెవరెండ్ చార్లెస్ జాన్సన్ బత్తుల



పాటలు పాడుతున్న సిస్టర్ మమత చార్లెస్ బత్తుల

## వైబ్రెంట్ కమ్యునిటీ చర్చ్‌లో ఘనంగా ప్రార్థనలు

రాజేంద్రనగర్,డిసెంబరు10(ప్రభాత ఉదయం) : అమెరికాలోని కెన్సాస్ సిటీ లో గల ద వైబ్రెంట్ కమ్యూనిటీ చర్చ్ లో గత ఆదివారం ఆరాధన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. చర్చ్ పాస్టర్ రెవరెండ్ చార్లెస్ జాన్సన్ బత్తుల ఆధ్వర్యంలో జరిగిన ప్రార్థనలలో అనేకమంది విశ్వాసులు పాల్గొన్నారు. క్రిస్మస్ దినాల్లో ఉన్న క్రైస్తవులందరూ యేసయ్యను ప్రకటించే వారిగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆరాధనలో సిస్టర్ మమత చార్లెస్ పాల్గొని పాటలు పాడారు.

## ఈ నెల 15న సత్సంగ్ విహార్ 14వ వార్షికోత్సవాలు



రాజేంద్రనగర్ లోని సత్సంగ్ విహార్

బుద్వేల్, డిసెంబరు 10(ప్రభాత ఉదయం) హైదరాబాద్ సత్సంగ్ విహార్ 14వ వార్షికోత్సవాలను ఈ నెల 15న నిర్వహించనున్నారు. ఈ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొననున్నారు. అందుకోసం సత్సంగ్ విహార్ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. సత్సంగ్ విహార్ అనేక సంవత్సరాలుగా ఉ న్నప్పటికి పెద్దదిగా పునర్నిర్మాణం చేసిన తర్వాత ప్రతి ఏడాది పెద్ద ఎత్తున వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 15న ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు సత్సంగ్ విహార్ వార్షికోత్సవాలను నిర్వహించనున్నారు. వివిధ రంగాల ప్రముఖులు సైతం ఈ వేడుకలకు హాజరౌతారని హైదరాబాద్ సత్సంగ్ విహార్ కార్యదర్శి అశోక్ గిద్వాని తెలిపారు. ప్రతి ఆదివారం సత్సంగ్ విహార్ ధ్యానం, భజనలు ఎత్తైన కొండలు, ఆహ్లాద కరమైన వాతావరణంలో ఉన్న హైదరాబాద్ సత్సంగ్ విహార్ లో ప్రతి ఆదివారం ధ్యానం. భజనలు నిర్వహిస్తారు. వందల సంఖ్యలో భక్తులు హాజరై భజనలు నిర్వహిస్తారు.



ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకల్ల నాగేందర్ రెడ్డి

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలిసిన కొండకల్ల నాగేందర్ రెడ్డి

రాజేంద్రనగర్,డిసెంబరు10(ప్రభాత ఉదయం):యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన అత్తాపూర్ కు చెందిన కొండకల్ల నాగేందర్ రెడ్డి మంగళవారం మైలార్ దేవ్ పల్లిలోని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ నివాసంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ నాగేందర్ రెడ్డిని సన్మానించి అభినందించారు. రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేయాలని సూచించారు.

## ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణ మాల సోదరులు సహకరించాలని కరపత్రం విడుదల

**ఎంఆర్ పిఎస్ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు అదిరాల రవి కుమార్ మహారాజ్**



రాజేంద్రనగర్,డిసెంబర్10 (ప్రభాత ఉదయం): మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలారా రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో మాదిగల మహా గర్జన జనవరి 19 తారీకు చలో హైదరాబాద్ కార్యక్రమనికి ప్రతి ఒక్కరు విచ్చేసి జయప్రదం చేయాలని ఎంఆర్ పిఎస్ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు అదిరాల రవి కుమార్ మహారాజ్ తెలిపారు.మంగళ వారం ఎమ్మార్పీఎస్ కార్య కర్తలారా ఏబిసిడి వర్గీకరణ గత 29 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమం చరిత్ర వెనుక అనేక ఆటుపోట్లు ఉన్నాయని కరపత్రం విడుదల చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిందలు వెన్నుపోట్లు నమ్మకద్రోహం కుట్రలు కుతంత్రాలు అణిచివేత అవమానాలు ప్రాణ త్యాగాలు ఇలా అనేక కష్టాలు వర్గీకరణకు మాల సోదరులు అడ్డుకోవడం సబబు కాదు అని ఆయన తెలిపారు.మాదిగ ఉప కులాలకు సమగ్రహ అభివృద్ధి కోరుకోవడం ఎమ్మార్పీఎస్ ముఖ్య ఉద్దేశం రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆదిరాల రవికుమార్ మహారాజ్ సూచించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజక వర్గం అధ్యక్షుడు ఈ యాదగిరి,నవీన్,రాజు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.



బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న తోకల శ్రీనివాస్ రెడ్డి

## రాజేంద్రనగర్ హరి హర క్షేత్రం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణ లో అయ్యప్ప స్వాములకు బిక్ష

రాజేంద్రనగర్, డిసెంబర్ 10(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ హరి హర క్షేత్రం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణ లో అయ్యప్ప స్వాములకు భిక్ష నిర్వహించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ జన్మ దిన సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గసభ్యుడు టీ అంజన్ కుమార్ గౌడ్, రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎం కొమరయ్య, అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్, బొక్కా బాల్ రెడ్డి,నగేష్, జగన్, సులిగె వెంకటేష్ ,డివిజన్ అధ్యక్షుడు జి బాబురావు,నల్లింగ్ రమేష్, జయనంద్ రెడ్డి, ఈ వేణుగోపాల్ తదితరులు పాల్గొనీ శుభాకాంక్షలు తెలిపారు.



యోగ మాస్టర్ శర్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న వై శ్రీధర్

## యోగా మాస్టర్ శర్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యోగా శిక్షకులు

రాజేంద్రనగర్, డిసెంబర్ 10(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో యోగ మాస్టర్ శర్మ జన్మదిన సందర్భంగా సెంటర్ లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జ్ కెఎల్ ఆర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఎన్ఆర్ లను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జి కేఎల్ఆర్ ను కలిసిన జిల్లా యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షులు కొండకల్ల నాగేందర్ రెడ్డి

రాజేంద్రనగర్, డిసెంబర్ 10(ప్రభాత ఉదయం) రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొండకల్ల నాగేందర్ రెడ్డి సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి , సీనియర్ నాయకులు దేపా భాస్కర్ రెడ్డి , జడ్పిటిసి , సీనియర్ నాయకులను నూతనంగా ఎన్నికైన మహేశ్వరం నియోజవర్గ యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులని మర్యాదపూర్వకంగా కలిశారు.




దూమ్ దామ్ పాటలతో యేసయ్య జీవిత కథను వివరిస్తున్న ఇమ్మానుయేల్ గాస్పెల్ మినిస్ట్రీస్ కు చెందిన పాస్టర్ లు యాకోబు, క్రిస్టఫర్, విజయ్ కుమార్, కరుణాకర్ లు



దూమ్ దామ్ పాటలు పాడిన పాస్టర్ల బృందంతో రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ కార్యదర్శి రెవరెండ్ ఎన్ రవి కుమార్



నృత్యం చేస్తున్న కిస్మత్ పూర్ రాక్ చర్చ్ చిన్నారులు



బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి అమ్మ ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ పాస్టరమ్మల ఫెలోషిప్ ప్రతినిదులు

# మునుపు ఉన్న తెలంగాణ తల్లినే తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
**షాద్ నగర్‌లో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ నాయకులు**
**భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు**

షాద్ నగర్,డిసెంబర్10 (ప్రభాత ఉదయం): తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమకారుల పైకి తుపాకులను గురిపెట్టిన నాయకులు నేడు తెలంగాణ ప్రజల అస్తిత్వం,తెలంగాణ బహుజనుల గురించి మాట్లాడడం వారికే చెల్లిందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.షాద్ నగర్ పట్టణంలో మనువు ఉన్న తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం మాట్లాడారు.తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బ తీసే విధంగా,సీమాంధ్ర నాయకులతో చేతులు కలిపి తెలంగాణ ఉద్యమాన్ని నీరుగారిచేందుకు ప్రయత్నించిన నాయకులు నేడు తెలంగాణ సంస్కృతి గురించి,ఉద్యమకారుల గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తుందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఆవిష్కరించిన తెలంగాణ తల్లి విగ్రహాని చూస్తే ఎవరికైనా ఏ భావన వస్తుందో అందరికీ తెలుసని,అభయాస్తమంటే ఏ పార్టీ గుర్తుతో మనము చర్చించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.నాడు మాజీ సీఎం కెసిఆర్ ఎంతోమంది మేధావులు,కళాకారులు,రచయితలు,సీనియర్ నాయకులు,ఉద్యమకారుల అభిప్రాయాలను,క్షుణ్ణంగా చర్చలు జరిపి,తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలు,సంపద వంటి అంశాలు ప్రపంచానికి తెలిసే విధంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించి ఆవిష్కరిస్తే,నేటి నాయకులు తమ వ్యక్తిగత ప్రచారాల కోసం తెలంగాణ ప్రజలకు ఇష్టం లేకున్నా,నియంత పోకడలను అవలంబిస్తూ,తెలంగాణ ప్రజలు బాధపడుతున్న,ప్రజలకు ఇష్టం లేకున్నా,ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని పేద మహిళగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని ఆయన తెలిపారు.


తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు

# ఈ నెల 12న శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయి విద్యార్థులకు సీఎం కప్ క్రీడా పోటీలు

బుద్వేల్, డిసెంబరు10(ప్రభాత ఉదయం): ఈ నెల 12న రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ ఓ ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, పరుగుపందెం పోటీలను నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ నెల 11న సాయంత్రం లోగా ఆసక్తి గల పాఠశాలలు 9440899993 నెంబర్ కు వాట్సాప్ గాఈ, ఫోన్ గానీ చేసి చెప్పాలన్నారు. వివిధ పాఠశాలల పిజికల్ డైరెక్టర్లందరు సమావేశమై ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ నల్ల హన్మంతు

# కేజీబీవీ నూతన భవనాన్ని ప్రారంభించిన మార్కెట్ యార్డు చైర్మన్

గద్వాల ప్రతినిధి, డిసెంబర్ 10(ప్రభాత ఉదయం)అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఆధిపత్య పోరుతో కేటిదొడ్డి కేజీబీవి పాఠశాల భవన నిర్మాణం పూర్తయిన రాజకీయ గ్రహణంతో భవన ప్రారంభోత్సవ కార్యక్రమం పలుమార్లు వాయిదా పడిన విషయం అందరికి తెలిసిందే. ఎట్టకేలకు ఎలాంటి హడావుడి లేకుండా కేటిదొడ్డి నూతన భవనాన్ని మంగళవారం ప్రారంభించారు. కేటిదొడ్డి మండల కేంద్రంలో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నూతన భవనాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ నల్ల హన్మంతు ప్రారంభించారు. కేటిదొడ్డి మండలానికి 2017-18లో కస్తూర్బాగాంధీ విద్యాలయం మంజూరు కాగ నూతన మండలంలో సొంత భవనం లేకపోవడంతో ధరూర్ మండలం ర్యాలంపాడు శివారులో గల ప్రభుత్వ క్వాటర్స్‌లో పాఠశాలను కొనసాగిస్తున్నారు. ఈ పాఠశాలలో 230 మంది బాలికలు చదువుతున్నారు. అసౌకర్యాల మధ్య విద్యార్థుల చదువులు కొనసాగుతున్నాయి. రూ.2.70 కోట్లతో కేటిదొడ్డి మండల కేంద్రంలో సొంత భవనం నిర్మించి అందుబాటులో తీసుకవచ్చారు. కేజీబీవి భవన నిర్మాణ పనులు పూర్తి అయిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఆధిపత్య పోరుతో ప్రారంభోత్సవానికి నోచుకోక రెండుసార్లు భవన ప్రారంభోత్సవం వాయిదా పడింది. ఎట్టకేలకు హడావుడిగా గద్వాల ఎమ్మెల్యే వర్గీయులు భవనాన్ని ప్రారంభించారు. కేజీబీవీ నూతన భవనం ప్రారంభించడంతో విద్యార్థినిలు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబివి ఎస్ఓ పద్మ, మాజీ జడ్పీటీసీ రాజశేఖర్, నాయకులు ఉరుకుందు, టీచర్ గోవిందు, శేఖర్ రెడ్డి, రాజేష్, యుగంధర్, తిక్కన్న, గోపాల్, నాసిర్, పవన్ కుమార్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేష్ గౌడ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలోనే ప్రజా విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ

**డిసిసిబి డైరెక్టర్ బూర్కుంట సతీష్**



శంషాబాద్, డిసెంబర్ 10( ప్రభాత ఉదయం) ఎన్నికలు జరిగిన ఏడాదిలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని డిసిసిబి డైరెక్టర్ శంషాబాద్ మాజీ జెడ్పిటిసి బూర్కుంట సతీష్ ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన వాగ్దానాలను అమరులు పరచడంలో ఘోరంగా విఫలం కావడం తొ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ పార్టీ జిమిక్కులు చేస్తున్నదని అగ్రహం వ్యక్తం చేశారు .. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం ఆందోళన నిర్వహించారు. శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఎయిర్ పోర్ట్ కాలనీ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బూర్కుంట సతీష్ మాట్లాడుతూ... ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ప్రజల దృష్టి మరణించడం కోసం రోజుకో కొత్త నాటకానికి తెర తీస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్. పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి డిసిసిబి డైరెక్టర్ మాచర్ల మోహన్ రావు. రాష్ట్ర నాయకుడు మంచర్ల శ్రీనివాస్, చిన్నగన్న రాజేందర్. వెంకటరెడ్డి చరణ్., కోఆప్షన్ సభ్యులకు గౌస్ పాషా, యూత్ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, రాచమల్ల రమేష్, బిక్షపతి, క్రాంతి, మురళి,కుమార్ శ్రీశైలం. జంగయ్య. గిరి గౌడ్. మాణిక్ రెడ్డి. బాలయ్య. మూర్తి. నవీన్ తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

# శంషాబాద్ లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

శంషాబాద్,డిసెంబర్ 10( ప్రభాత ఉదయం) రాష్ట్ర ప్రభుత్వం షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకం కింద అందజేసిన 70 చెక్కులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం పంపిణీ చేశారు. తహసిల్దార్ రవీందర్ దత్. ఎంపీడీవో మున్ని ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వీటిని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించడం పట్ల ప్రకాష్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని సూచించారు. అర్హులైన వారందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్ .మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డి. వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్. మాజీ వైస్ ఎంపీపీ నీలం మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# రామాంజపూర్ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం

శంషాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలంలోని రామంజపురం మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం కూడా ఏర్పాటు చేశారు. ఈ సమావేశం గ్రామ పెద్దలు పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు అందించిన సేవలను, గుర్తుచేసుకొని శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. స్థానిక యువ నాయకుడు పుంజాల మహేష్ ఉపాధ్యాయులు చేసిన సేవలను గుర్తు చేశారు. వారు చిత్తశుద్ధితో నేర్పించిన విద్యార్థులతోనే తాము ప్రయోజకులమయ్యామని అన్నారు. గురువులకు సన్మానం సన్మానం చేసే అవకాశం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ జ్యోతి. సత్యనారాయణ. స్తుతి. సమత. శబ్నం. అజ్మత్. హార్నాల్డ్. విజయ్. మక్బూల్ హైమత్ చంద్రశేఖర్ .జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

# నవోదయ పాఠశాల దేవరకద్ర నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలి

**పాఠశాల మంజూరు వెనక మా కృషి ఉంది**
**మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**

కొత్తకోట,డిసెంబర్11(ప్రభాత ఉదయం) ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్టానికి 7 నవోదయ పాఠశాలలను మంజూరు చేసిందని అందుకు స్వాగతిస్తూన్నాము.. మహబూబ్ నగర్ కు మంజురైనా నవోదయ పాఠశాలను దేవరకద్ర నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలనీ పాలమూరు ఎంపీ డీకే అరుణ, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకెసిని విశ్వేశ్వర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి నవోదయ పాఠశాల రావడం పట్ల మా కృషి చాలా ఉందని అన్నారు. 2019 మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, నేను కలిసి కేంద్ర మంత్రిని కలిసి దేవరకద్ర నియోజకవర్గంలో నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలనీ లెటర్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఆ తర్వాత దానిని కేంద్ర మంత్రికి గుర్తు చేస్తూ వచ్చామని చెప్పారు. మా ప్రయత్నం, మా కృషి వల్లే ఈ రోజు నవోదయ పాఠశాల మంజూరైందని గుర్తు చేశారు. అందుకే ఎంపీ డీకే అరుణ, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మా ప్రయాసాన్ని గుర్తించి దేవరకద్ర నియోజకవర్గంలో నవోదయ పాఠశాల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దేవరకద్ర నియోజకవర్గంలో నవోదయ పాఠశాల ఏర్పాటు కొరకు కావాల్సినంత స్థలం కూడా సిద్ధంగా ఉందని చెప్పారు. మన ఉమ్మడి జిల్లాలో ఒక్కటే నవోదయ ఉందని మరొకటి వస్తే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించిన వారం అవుతామని భావించి అప్పటి నుండి ప్రయత్నించమని మా ప్రయత్నమే ఈ రోజు పాఠశాల వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 10(ప్రభాత ఉదయం) ఈ నెల 15,16 తేదీల్లో జరిగే గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో పోలీస్ నోడల్ అధికారులు, అన్ని శాఖ అధికారులతో గ్రూప్-2 పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ... ఈ నెల 15న రెండు పేపర్లు ఉంటాయని, ఉదయం 10 గంటల నుండి 12:30 గంటల వరకు మొదటి పేపర్ ఉంటుందని మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రెండో పేపర్ నిర్వహించడం జరుగుతుందని, రెండోవ రోజు 16న రెండు పేపర్లు ఉంటాయని, ఉదయం 10 గంటల నుండి 12:30 గంటల వరకు మొదటి పేపర్ ఉంటుందని మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రెండో పేపర్ నిర్వహించడం జరుగుతుందని మొత్తంగా రెండూ రోజుల పాటు నాలుగు పేపర్లు ఉంటుందని తెలిపారు. అభ్యర్థులను పరీక్షకు ఉదయం 8.30 గంటల నుండి 9:30 గంటల వరకు పరీక్ష కేంద్రాల్లో అనుమతిస్తారని, 9.30 గంటల తర్వాత గేట్లు మూసి వేయబడుతాయని, ఆలస్యంగా వస్తే అభ్యర్థులను అనుమతించరని తెలియజేస్తారు. పోలీస్ నోడల్ అధికారులు,చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ గ్రూప్-2 పరీక్షకు జిల్లాలో 90 పరీక్షా కేంద్రాల్లో 56883 మంది అభ్యర్థులు రాస్తున్నారని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఐడెంటిఫికేషన్ అధికారులు, శాఖాపరమైన అధికారులు, నోడల్ అధికారులు చేయాల్సిన పనులపై అదనపు కలెక్టర్ వివరించారు. పరీక్ష కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని, పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144, సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు, పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు, విద్యుత్ అంతరాయం రాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు, కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని, పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని టీజీ ఆర్టీసీ అధికారులకు సూచించారు, పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని, పోలీస్ నోడల్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, నోడల్ అధికారులు, రీజినల్ కోఆర్డినేటర్లు, రూట్ ఆఫీసర్లు, ఇతర నోడల్ అధికారులు, డిపార్ట్మెంట్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా లింగమయ్య జాతర ఉత్సవాలు





గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 10 (ప్రభాత ఉదయం) నెత్తిన బోనంతో కటారీలు చేతబూని, భేరీలు మోగించారు.. కాళ్లకు గజ్జెలు కట్టి నృత్యాలు చేస్తూ లింగమయ్య స్వామికి బోనాలు సమర్పించారు. ఓ లింగా.. ఓ లింగా అంటూ గుడి చుట్టూ అయిదు సార్లు ప్రదక్షిణలు చేశారు. ఇలా.. అమరచింత మండలం నందిమల్ల ఎక్స్ రోడ్డు గ్రామంలో శ్రీలింగమయ్య స్వామి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు శ్రీలింగమయ్య స్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగాడప్పు వాయిద్యాల మధ్య స్వామి ఆలయానికి ప్రత్యేక కుండలో తయారు చేసిన నైవేద్యాని లింగమయ్య స్వామి వారికి సమర్పించారు. అనంతరం శ్రీలింగమయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలను సమర్పించారు. అంతకుబముందుశ్రీ లింగమయ్య జాతర ఉత్సవాల సందర్భంగా పోతురాజుల నృత్యాలు, బైనొల్ల పాటలతో గ్రామంలో వీదుల గుండా డప్పు వాయిద్యాలతో ఊరేగించారు. జాతర ఉత్సవాల్లో గ్రామ పెద్దలు చుక్క చిన్న ఆశిరెడ్డి, మరాఠీ లక్ష్మారెడ్డి, చిన్నబాయి ఆశి రెడ్డి, పరిగి రంగారెడ్డి, బురుజు మన్యపురెడ్డి, చుక్క నరేంద్ర, చుక్క కృష్ణవర్ధన్, మొరెడ్డి ప్రభాకర్, జనార్దన్, వద్ది గడ్డ మునిరెడ్డి,సుదర్శన్ రెడ్డి, చుక్క తిరుపతిరెడ్డి,పరిగి శేకర్, బురుజు నరేష్, మోహన్, మరాఠీ శీను, మరాఠీ చంద్రశేఖర్, సుకర్ణ, అరవిందు,మొరెడ్డి ఆంజనేయులు, సత్యన్న, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.